# సూర్య

సోమవారం01 జనవరి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు








నూనె మల్లిఖార్జున యాదవ్

వై.యస్.ఆర్.సి.పి. సీనియర్ నాయకులు, కో-ఆప్షన్ సభ్యులు మున్సిపల్ కార్పొరేషన్ - నెల్లూరు



# నానా అవస్థలతో నల్లపురెడ్డిపల్లి రోడ్డు

## -ప్రమాదాల భయం...

## ఆందోళనకరం.....

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆరోడ్డు కేవలం 2కిలోమీటర్లలోపే.... నిత్యం మూడు గ్రామాల ప్రజల రాకపోకలు.... ఆత్మకూరుకు కూతవేటు దూరంలోని గ్రామరహదారి.... అవస్థలమయం..... ఆందోళనకరం...... ఇదే ఆత్మకూరు మండలం లోని నట్టపురెడ్డిపల్లి గ్రామరహదారి. ఆత్మకూరు-బట్టేపాడు రోడ్డునుండి నల్లపురెడ్డిపల్లికి వెళ్ళే రోడ్డు ఇరువైపులా పచ్చనిపైర్లతో పొలాలు కాగా మధ్యలో అడుగడుగునా ఏర్పడిన గుంటలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వాహనాలు ఆరెండు కిలోమీటర్లు వెళ్ళాలంటే అర్థగంటకుపైగా పడుతుందని వాపోతున్నారు. ద్విచక్రవాహనకారులైతే నానా అవస్థలు పడతుండడంతోపాటు రాత్రివేళల్లో ప్రమాదాలకు గురవుతున్నామని వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆగుంటల్లో నీరుచేరి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. అడుగడుగునా ఏర్పడిన ఈగుంటలను చూస్తుండే పాలకులు కానీ, అధికారులు కానీ కనీసమరమ్మత్తులు చేయించే యోచనే చేయడంలేదని ఆయా గ్రామాల ప్రజలు నిష్టూరం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఆరోడ్డును పరిశీలిస్తున్న విలేకరులతో పలువురు మాట్లాడుతూ తమ రోడ్డు దుస్థితి గురించి అనాదిగా ఎవరూ పట్టించుకోవడంలేదని తీవ్ర ఆవేదనతో తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, మండల,గ్రామస్థాయి పాలకులు స్పందించాలని, మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.



## నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు-సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్

**నెల్లూరు ,మేజర్ న్యూస్** నెల్లూరు నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్క కుటుంబం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా మీపై ఉండాలని, 2024లో నగర ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని కోరుతూ మీ.. సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్

## అంగన్‌వాడీభవనాల నిర్మాణాలు పూర్తయ్యేనా....

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో నిధులకొరత అని, ఇతరత్రా కారణాలని అనేక భవనాలు నిర్మాణాలు అర్థాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తుండడం, పూర్తియిన భవనాలు వివిద కారణాలతో వినియోగంలో లేకుండా నిరుపయోగంగా దర్శనమిస్తుండడం అనాదిగా ఆనవాయితీగా ఉంది. మండలంలోని నువ్వురుపాడు అరుందతీయ కాలనీలో గత మూడేళ్లుగా ముళ్ళచెట్ల మధ్య ఒక అర్థాంతరనిర్మాణ భవనం కన్పిస్తుంటుంది. అది అంగన్‌వాడీ భవనమని, శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని కాలనీవాసులు తెలిపారు. నువ్వురుపాడు, మహిమలూరు, అప్పారావుపాళెం, నాగులపాడు,చెర్లోయడవల్లి, సాతానుపల్లి, శ్రీనివాసపురం, పమిడిపాడుల్లో కూడా అదేమాదిరిగా భవనాల నిర్మాణాలు నిలిచిపోయి ఉన్నాయని ఆయా గ్రామాల వారు చెబుతుండేవారు. అప్పట్లో ఒక్కో భవనానికి 7లక్షల రూపాయలవంతున మంజూరు కాగా శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని చెబుతుండేవారు. ఆత్మకూరులో పలు భవనాల పరిస్థితి చూస్తే అత్యంత విడ్డూరంగా, విచిత్రంగా ఉంటుంది. 9సంవత్సరాలుగా ఆర్‌అండ్‌బి అతిధిగృహం భవనం, ఐదేళ్ళుగా ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాలభవనాల నిర్మాణాలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. సాతానుపల్లి వద్ద నిర్మించిన పాఠశాల భవనం, కమ్యునిటిహాల్ నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉన్నాయి. మహిమలూరులో డ్వాక్రా భవనం 12సంవత్సరాలుగా శ్లాబ్‌లెవల్‌లో దర్శినమిస్తోంది. ఈవిషయమై అధికారులతో మేజర్‌న్యూస్ మాట్లాడగా ప్రాజెక్ట్ పరిధిలో దాదాపు 20 భవనాలు ఇలాగే ఉన్నాయని, నిధులు కొరతతో పనులు నిలిపివేవామని తెలుపగా తమవంతుగా ఏయి ద్వారా ఏఏ భవనానికి ఎంత నిధులు అవసరమో అంచనాలు వేయించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, ఇంకా నిధులు మంజూరు కాలేదని వారు పేర్కొన్నారు. మరి జిల్లా అధికారులు స్పందించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**నెల్లూరు ,మేజర్ న్యూస్** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ శ్రీ ఎం హరి నారాయణన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నిరంగాల్లో జిల్లా ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తితో జిల్లా అధికార యంత్రాంగం పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాల లబ్ది ప్రజలకు చేకూరేలా అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జాయింట్ కలెక్టర్**

– జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ శ్రీ కూర్మనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు లభించి ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## జనం కోసం జనసేనకు విశేష స్పందన

## - జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి



**నెల్లూరు,మేజర్‌న్యూస్:**జనం కోసం జనసేన కార్యక్రమానికి ప్రజల్లో విశేష స్పందన కనిపిస్తుందని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులతో కలిసి నగరంలోని లస్సీ సెంటర్, పరిసర ప్రాంతాల్లో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి షాపుకు వెళ్లి కరపత్రాలను అందజేశారు. వైసీపీ వైఫల్యాలను సూచించే కరపత్రాలను వారు అందజేశారు. ఈసారి జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు సుందరరామిరెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటిద్దాం...

**నూతన సంవత్సరం అంటే తేదీ మారడం కాదు.....**

**జిల్లా ప్రజలకు 2024 నూతన**

**ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు...**

**- షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు**

**పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు...**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా ప్రజలకు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ 2024 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటివ్వాలని, సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని సూచించారు. నూతన సంవత్సరం అంటే కేవలం తేదీ మారటం కాదని మన ప్రగతిని సమీక్షించుకునే సమయమని, లక్ష్యసాధనకు పునరంకితం కావాలని అన్నారు.ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ఆనందకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులు,యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రణాళికతో ముందుకు సాగాలని, ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని సూచించారు...



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి కాకాని

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం సరికొత్త శుభాలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్థిల్లాలని, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి పుష్కలంగా రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి కలబోసిన సుభిక్ష పాలన ఈ నూతన సంవత్సరంలోనూ విజయపథంలో కొనసాగాలని మంత్రి ఆకాంక్షించారు.

## గోదాదేవికి ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్** తిరుమల నగర్ లో వేంచేసియున్న శ్రీ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము నందు ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గోదాదేవికి ప్రత్యేక పూజలు అభిషేకాది అర్చనలను ఉభయ దాతలు అయినటువంటి వెలుగోటి కృష్ణ వారి ధర్మపత్ని సుమలత గార్లచే నిర్వహించిరి. ముందుగా స్వామివారికి సుప్రభాత సేవ అర్చనలు అభిషేకాలు అయినా అనంతరం గోదాదేవికి శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక అష్టోత్తరము అభిషేకములు పూజలు గావించిరి. స్వామి వార్లకు ప్రత్యేక పూలతో అలంకరణలు గావించేరి. పై కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు తిరుమల చారి కుమారస్వామి దేవస్థాన ధర్మకర్తలు కాసా రాఘవరెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు మరియు భక్తులు నీరు కట్టి శ్రీనివాసులు భవాని గార్లు రాజి పాల్గొనిరి.

## సత్యాన్ని ఆశ్రయించడమే ధ్యానం

### - గుంటూరు మాస్టర్ ప్రేమ్ కుమార్.



**వింజమూరు మేజర్ న్యూస్** శాశ్వతమైన, నిత్యమైన, కోట్ల సూర్య కాంతితో సమానమైన ఆత్మతో అనుసంధానం చెందడమే సత్యమని, దీనికి ధ్యానమే సరైన ఆయుధమని గుంటూరు సీనియర్ పిరమిడ్ మాస్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు . వింజమూరులోని శ్రీ వేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం నందు ఆదివారం- ఆత్మజ్ఞానం కార్యక్రమంలో ఆయన పాల్గొని అద్భుతమైన ఆత్మజ్ఞానాన్ని అందించారు. ధ్యానంలో కూర్చున్నప్పుడు మనలో ఉండే లోపాలను ఎరుకతో గుర్తించాలని వాటికి సరైన పరిష్కారం కూడా మన ఆత్మ ద్వారా మనకు అందుతుందని ఇలాంటి ధ్యానమే సరైన ధ్యానమన్నారు పాపము ,పుణ్యము, ముక్తి గూర్చి చక్కటి ఉదాహరణలతో మంచి జ్ఞానాన్ని అందించారు. నెగటివ్ మాటలు వలన మనకు శాపాలు పాపాలు కలుగుతాయని కాబట్టి ఎక్కువగా మౌనంగా ఉండేది అలవాటు చేసుకోవాలని, మాటలు చాలా జాగ్రత్తగా వాడాలని, దీనికి ధ్యానమే సరైన పరిష్కారం అన్నారు. తీవ్రమైన వెన్నునొప్పి, గూని, మంచం మీద నుంచి లేవలేని పరిస్థితి నుంచి ధ్యానం ద్వారా ప్రస్తుతం ఎలా ఉత్సాహంగా, ఆనందంగా, శక్తివంతంగా తయారైనది నేనే ఉదాహరణ అనీ, వారి యొక్క అనుభవ జ్ఞానాన్ని అద్భుతంగా కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. ధ్యానము ద్వారా అన్ని రకాల వ్యాధులను పూర్తిగా నిర్మూలించుకోవచ్చునని, డాక్టర్లు సైతం చేతులెత్తేసిన వ్యాధులకు సరైన పరిష్కారం 'శ్వాస మీద ధ్యాస' ధ్యానమని తెలిపారు. డాక్టర్ గోపాల్ కృష్ణ స్పిరిచువల్ టాబ్లెట్స్ గురించి చక్కటి జ్ఞానం అందించారు .మహా యోగీశ్వరుల యొక్క జీవిత చరిత్రలను స్ఫూర్తిదాయకంగా వివరించారు. ప్రతిరోజు సరైన ధ్యానం చేసినప్పుడు మాత్రమే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని చెప్పారు. మహా శక్తి క్షేత్రానికి బీసీ కాలనీ రాజేశ్వరి మాస్టర్ బుద్ధుని యొక్క విగ్రహం బహుకరించారు .అందరికీ హాజరైన ధ్యానులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి 2024 క్యాలెండర్ అందించారు. అందరికీ షడ్ర సోపేతమైన అన్న ప్రసాదం అందించారు. చక్కటి జ్ఞానమందించిన మాస్టర్ నీ శాలువాతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో విద్యుల్లత, ఉమా, సుప్రజా, రాజేశ్వరి, పెంచలమ్మ, స్వరాజ్యం, పద్మ, నారాయణరెడ్డి, హజరత్, సుబ్బారెడ్డి, చిన్న, సుబ్బారావు, ఆచారి ఇంకా ధ్యానులందరూ పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ కి శంకుస్థాపన

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పట్టణంలోని దేవతా మహల్ నుండి పై నుండి వచ్చే మురుగు కాలువలో భూగర్భ డ్రైనేజీగా మార్చేందుకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జిబి కే ఆర్ ఎస్ టి కాలనీ నుండి దేవతా మహల్ వరకు వచ్చే మురుగు కాలువకు అండర్ గ్రౌండ్ గా పెద్ద పైపులు ఏర్పాటు చేసి దానిపైన సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు ప్రయత్నం చేశారు భూగర్భ డ్రైనేజీగా ఎక్కడా లేని విధంగా తొలిసారిగా వింజమూరు పట్టణంలో ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది భూమి లోపల మురుగునీరు దానిపైన వాహన రాకపోకలకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేసేందుకు సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సుబ్బారెడ్డి తెలిపారు దీనివల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అనారోగ్య పరిస్థితుల్లో రాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం సహాయపడుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ సుజన ఉపసర్పంచి ఎం



జయలక్ష్మి మండల ఉపాధ్యక్షురాలు బి సుమలత వనిపెంట హేమావతి డేగ వంశీ వల్ల పురుషోత్తం మౌనిక కాటం ప్రసన్న గవ్వల మల్లికార్జున మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గుణ్ణం ప్రసాద్ రెడ్డి మద్దూరి చిన్నికృష్ణారెడ్డి మద్దూరు బాలకృష్ణ రెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్దూరు గోపాల్ రెడ్డి జూపల్లి రాజారావు కాటం రమణారెడ్డి కొండ వెంకటేశ్వరరావు ఎన్ రాయుడు బండి కృష్ణారెడ్డి గణపం పెద్ద మాలకొండ రెడ్డి తదితరులున్నారు

## శ్రీరాముని అక్షింతలతో పట్టణంలో శోభాయాత్ర



### శ్రీరాముని అక్షింతలు పంపిణీ

**వింజమూరు మేజర్ న్యూస్** రామ మందిరం నుండి తెచ్చిన శ్రీరాముని అక్షితలు పట్టణంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆ అక్షింతలతో చెన్న కేశవుల స్వామి ఆలయం నుండి యాత్ర ప్రారంభమైంది ఎర్రబల్లి పాలెం మీదగా రామ మందిరం వద్ద ఉంచి హారతులు ఇచ్చి అనంతరం శివాలయం వద్ద శివుని ఆశీర్వాదాలు పొంది ఈ శోభాయాత్రను బంగ్లా సెంటర్ వరకు సాగించారు మండలంలోని ప్రతి గ్రామానికి ఆయా గ్రామాల్లో నుంచి వచ్చిన సమరసత్వ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో పంపిణీ చేయనున్నారు జనవరి 22న రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఇంట కనీసం ఐదు దీపాలు వెలిగించాలని సూచించారు తొలుత అక్షింతలను మేళతాళాలతో భక్తులతో కలిసి ఊరేగింపుగా తీసుకొచ్చారు ఈ అక్షింతలు ప్రతి గ్రామంలోని ప్రతి గడపకు చేరేలా శ్రీరాముని ఆశీస్సులు ఉండేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో కందల మధు గంగిశెట్టి అదరత్తయ్య బ్రహ్మయ్య గని పరమేశ్వరరావు పొన్నూరు ప్రకాష్ సురేషు ఎల్లాల రఘురాంరెడ్డి బాలకృష్ణ కళ్యాణ్ తదితరులు ఉన్నారు

## ప్రజల్లో హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన రఘు..



### రఘునాథ్ రెడ్డికి ఘనంగా జన్మదిన వేడుకలు..

**సంగం.మేజర్ న్యూస్.** స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విధేయుడుగా, ఆయన అడుగులో అడుగు వేసిన మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి ప్రజల హృదయాలను గెలిచిన ఆ వ్యక్తికి ఆదివారం 50 వ పుట్టినరోజు వేడుకలు వైసిపి నాయకులు, ఆర్యవైశ్య నాయకులు అనుమాన శెట్టి రామారావు, దేవాలయ చైర్మన్ పెరుమాళ్ళ రవీంద్రబాబు,రమేష్ బాబు,ఊటుకూరుజనార్దన్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కే జహంగీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగం బస్టాండ్ సెంటర్లో వైసిపి మాజీ మండల కన్వీనర్, వైసిపి సీనియర్ నాయకులు కంటాబత్తిన రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు మధ్యఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా ఏర్పాటు చేసిన కేకును రఘునాథరెడ్డి తో కట్ చేయించి సంబరాలు నిర్వహించారు. సంగం గ్రామానికి ఆయన ఎన్నో అభివృద్ధి పనులు చేశారని కొనియాడారు .ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మండలంలో ఎదురులేని నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగారని, మరెన్నో పదవులు అలంకరించాలని, నిండు నూరేళ్లు జీవించాలని తెలిపారు. రఘునాథ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సహకారంతో అండదండలతో మండలంలోని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు.కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి సిమెంట్ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేమన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సర్పంచుల సంఘం నాయకులు మాణికుల చందన్ కుమార్, వైసిపి నాయకులు ఫణి కుమార్ రెడ్డి,,పట్టాభిరామిరెడ్డి, కొరిమెర్ల మల్లికార్జున రావు,,సోషల్ మీడియా కన్వీనర్, చిరివెళ్ల వేణు, ఎర్రంశెట్టి శివకుమార్, ఎందాసి మహేష్ బాబు, మాజీ జెడ్పిటిసి దేవ సహాయం,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో అయోధ్యశ్రీరాముని అక్షింతలకు ఘనస్వాగతం

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** అయోధ్యలోని శ్రీరాముని అక్షింతలు ఆదివారం ఆత్మకూరు పట్టణానికి చేరాయి. ఈ అక్షింతలతో వచ్చిన సమూహానికి పలువురు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. జనవరి22వతేదీన ఆయోధ్యలో ప్రతిష్టకానున్న హిందువుల చిరకాలకోరిక అయోధ్య శ్రీరామ మందిరంనుండి అక్షింతలు పూజలనంతరం దేశంలోని అన్ని ప్రాంతాలకు పంపుతుండగా ఈక్రమంలో ఆత్మకూరుకు కూడా చేరుకున్నాయి. పట్టణంలో బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, విశ్వహిందూపరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమవరపు యానాదిరెడ్డి, విహెచ్‌పిఎస్ నాయకుడు గడ్డం వెంకటేశ్వర్లురెడ్డి, మాజీ కౌన్సిలర్ దోర్నాదు సురేష్‌బాబు, ఆర్యవైశ్యప్రముఖులు గార్లపాటి సురేష్‌బాబు తదితరులు ఘనంగా స్వాగతం పలికి పట్టణశివార్ల నుండి శ్రీరామాలయం వరకు రామకీర్తనలతో జైశ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు జరిపి అక్షింతలను రామాలయంకు చేర్చారు. అత్యంత పవిత్రమైన అక్షింతలు మన పట్టణానికి చేరాయని, ఇంటింటికి చేరుస్తామని, ఈనెల22వతేదీ అయోధ్యలో విగ్రహప్రతిష్ట సందర్భంగా అందరూ తమ ఇళ్ళలో దీపారాధన చేయాలని కుడుముల సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. జనవరి1నుండి15వతేదీ వరకు



గ్రామాల్లోని ఇంటింటికి అక్షింతలను అందజేయనున్నామన్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ , ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు, ఆర్యవైశ్యప్రముఖులు, అధికంగా మహిళలు, అయోధ్యతీర్థట్రస్ట్ సభ్యులు, తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంచానికే పరిమితమైన పేదదళిత ఇంజనీరింగ్ విద్యార్థి

### -సిం.ఎంకు విన్నవించినా ఫలితం శూన్యం

### -ఆపన్నహస్తంకోసం తల్లిదండ్రుల ఆశలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** బంగారుభవిష్యత్తు పొందగలనన్న కోటి ఆశలతో ఇంజనీరింగ్ విద్యను అభ్యశిస్తున్న ఓ విద్యార్థి నాలుగవ సంవత్సరం బిటెక్ కొనసాగుతున్న దశలో అనూహ్యంగా మధుమేహవ్యాధి అత్యంత తీవ్రస్థాయిలో సోకి అనేక చికిత్సల అనంతరం నడవులేని స్థితిలో మంచానికే పరిమితమైన పరిస్థితి ఆత్మకూరులో హృదయవిదారకంగా ఉంది. స్తానిక క్రిస్టియన్‌పేటలో నివాసం ఉంటున్న కనుమూరు పెంచలయ్యకు భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు. పెంచలయ్య కూలిపనులద్వారా జీవనం సాగిస్తుండగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజ్‌రీయంబర్స్‌మెంట్ ద్వారా బిడ్డలను చదివించుకుంటుండగా పెద్దకుమారుడు ప్రేమ్‌కుమార్ 2013లో ఫైనలియర్ ఇంజనీరింగ్ చదువుతున్న సమయంలో షుగర్‌వ్యాధి సోకినది. ఈవ్యాధి అత్యంత తీవ్రంగా సోకడంతో అప్పటినుండి ఎముకలు, కీళ్ళు, నరములపై తీవ్ర ప్రభావంపడి నెల్లూరు, తిరుపతి, చెన్నైలలో చికిత్స చేయించసాగారు. ఉన్న కొద్దిపాటి ఇంటిని విక్రయించి దాదాపు 8లక్షలు వెచ్చించానని పెంచలయ్య తీవ్ర ఆవేదనతో తెలిపాడు. ఎంతచేసినా తమ బిడ్డకు వ్యాధి నయం కాలేదని, దాంతో ఆర్థికచేయూతకోసం రెండేళ్ళ క్రితం ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించానన్నారు. తమ బిడ్డ భవిష్యత్తు ప్రశ్నార్థకమైందని, జీవనం కోసం నెలకు 10వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని, తమ కుటుంబపోషణకుగాను తమ బిడ్డల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, 2ఎకరాల భూమి మంజూరు చేయాలని ముఖ్యమంత్రికిచ్చిన వినతిపత్రంలో కోరానని, అయినా ఎలాంటి ఫలితం లేకపోయిందని పెంచలయ్య పేర్కొన్నారు. అనారోగ్యంతో మంచానికే పరిమితమైన తమ కుమారుడు ప్రేమ్‌కుమార్‌కు వైద్యచికిత్సలు చేయించేందుకు కూడా ఆర్థికవెసులుబాటు లేక తీవ్రంగా ఇబ్బందిపడుతున్నానని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఎవరైనా దాతలు తయార్ద్రహృదయంలో తమ బిడ్డను ఆర్థికంగా ఆదుకోవాలని పెంచలయ్య కోరారు. 7288074760 ఫోన్‌నెంబర్‌తో తనను పలకరించి తమవంతుగా ఆదుకోవాలని , తాను ఆపన్నహస్తం కోసం ఆశిస్తున్నానని, తనబిడ్డ వైద్యం కోసం సాయమందించాలని పెంచలయ్య వేడుకుంటున్నారు.

## ఇ.వి.ఎంల వినియోగ అవగాహన కౌంటర్ ఏర్పాటు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ఆర్డీవో కార్యాలయం వద్ద రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వి.వి.ప్యాట్స్‌ల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇ.వి.ఎం, వి.వి.ప్యాట్స్ నమూనాలను అక్కడ ఉంచి ఒక ఆపరేటర్‌ను నియమించారు. ఈ యంత్రాల వినియోగం గురించి ఆయన ప్రయోగాత్మకంగా ప్రజలకు వివరిస్తున్నాడు. పోలింగ్‌కేంద్రంలోపలికి ప్రవేశించి ఓటును ఇవిఎం ద్వారా వినియోగించకునేంతవరకు ఏవిధంగా వ్యవహరించాలనే విషయమై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతోపాటు వివరించి అవగాహన కల్పిస్తున్నారు.

# దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చిన అంగన్‌వాడీలు



### -20వరోజు సమ్మెలో వినూత్న నిరసన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** న్యాయమైన తమ కోర్కెల సాధనకోసం చేస్తున్న శాంతియుత ఉద్యమంలో భాగంగా ఆత్మకూరులో నిరవధికసమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు ప్రభుత్వం తమ మొర ఆలకించడంలేదంటూ ఒక దున్నపోతుకు తమ డిమాండ్ల వినతిపత్రం అందజేసి వినూత్నతరహాలో నిరసన తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె ఆదివారానికి 20వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండవారు. ఆదివారం దున్నపోతుకు వినతిపత్రం అందజేసి ఈప్రభుత్వం మొద్దునిద్రలో ఉందని, అంగన్‌వాడీల ఘోష విన్పించడంలేదని, కన్పించడంలేదంటూ సరికొత్త నిరసన కార్యక్రమం నిర్వహించారు. వారంతా ఆత్మకూరు పట్టణ చెరువువద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం వారు ప్లకార్డులతో, నినాదాలు చేసుకుంటూ ప్రదర్శనగా వెళ్ళి ఒక దున్నపోతుకు వినతిపత్రం మెడలో తగిలించారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హెూరెత్తించారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్యలు ప్రసంగించారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించకుండా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. అంగన్‌వాడీల కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ, డేవిడ్‌రాజు,నాగయ్యలు పేర్కొన్నారు. అంగన్‌వాడీల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వం వారు ముక్తకంఠంతో తమకు కనీసవేతనాలు ఇవ్వాలని కోరుతుండగా ఏమాత్రం స్పందించకుండా మొద్దునిద్రలో ఉందని వారు విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి అంగన్‌వాడీల కోర్కెలు ఆమోదించాలని, కనీసవేతనాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నెల్లూరులో శాంతియుతంగా ధర్నా చేస్తున్న సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ నాయకులు, అంగన్‌వాడీల పట్ల అత్యంత దారుణంగా వ్యవహరించారని, తమనకాండ సృష్టించారని, అక్రమంగా అరెస్ట్ చేశారని వారు ఈసంఘటనను తీవ్రంగా ఖండించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధనగ్నప్రదర్శనతో మున్సిపల్ కార్మికుల నిరసన



### -6వరోజుకు చేరిన నిరవధికసమ్మె

### -మద్ధతుగా పాల్గొన్న వైసిపిరెబల్ కౌన్సిలర్ "సూరా"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులను నిర్లక్ష్యం చేయడం శోఛనీయమని సిఐటియు, ఆసంఘ అనుబంధ మున్సిపల్ కార్మిక,ఉద్యోగసంఘం నాయకులు విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక అమలుకునోచుకోలేదని, ఎన్నిదపాలు విన్నవించినా, ఆందోళనలకు దిగినా స్పందించనందున అనివార్యమై నిరవధిక సమ్మెకు తమ యూనియన్ అధిస్టానం నిర్ణయించిందని సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి జి.నాగేంద్ర, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజులు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా మంగళవారం వారు విధులకు హాజరుకాకుండా నిరవధిక సమ్మె చేస్తూ ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయంలో ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వారి సమ్మె ఆదివారానిక 6వరోజుకు చేరుకొని కొనసాగుతుంది. వారంతా అర్ధనగ్నప్రదర్శనతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్ 20వవార్డు వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరాభాస్కరరెడ్డి కూడా వారికి మద్ధతుగా పాల్గొని ఆయన కూడా అర్ధనగ్నంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, సిపిఎం, మున్సిపల్ కార్మికసంఘ నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజలకోసం పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తూ సేవలందిస్తున్న కార్మికులకు కనీసవేతనాలివ్వక పోవడం అత్యంత శోఛనీయమన్నారు. పారిశుధ్య కార్మికులు అపరిశుభ్రతను తెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని, అలాంటి వారిని నిర్లక్ష్యం చేయడం దారుణంగా ఉందన్నారు. గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని, సమానపనికిసమానవేతనం ఇస్తామని హామీ ఇవ్వగా ఈనాటికీ అమలుకు నోచుకోలేదన్నారు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న హామీ కూడా అమలుకునోచుకోలేదని వారు విమర్శించారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమంటూ తమ కుటుంబాల్లో సంక్షేమపథకాలు వర్తింపజేయడం లేదని ఆవేదనతో తెలిపారు. కరోనా సమయంలో కార్మికులు పలువురు మృతిచెందగా ఒక్కో కుటుంబానికి 10లక్షల రూపాయల ఆర్థికసాయమందిస్తామన్నారని, ఈనాటివరకు చెల్లించలేదని, కనీసవేతనాలివ్వనందున చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతున్నారని, కార్మికులపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున తమ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె అనివార్యమైందని నాగేంద్ర పేర్కొన్నారు. . ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌరవాధ్యక్షుడు రూబిన్, అధ్యక్షుడు ఎస్.డి.రిజ్వాన్, కోశాధికారి యు.గురవయ్య, ఎం.భాస్కర్, దేవరపాటి చిన్నబాబు, జి.శ్రీను, ఎం.కమలమ్మ, పి.ధనమ్మ,పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో తరచూ ట్రాఫిక్ ఇక్కట్లు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రధానరహదారిపై నిత్యం ట్రాఫిక్ స్థంభిస్తూ వాహనకారులు, ద్విచక్రవాహనకారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. గతంలో రోడ్డును విస్తరించినా ఎక్కడబడితే అక్కడే దుకాణాలముందు వాహనాలు నిలుపుతుండడం, సోమశిల రోడ్డు సెంటర్‌వద్ద వాహనాలు అనంతసాగరం వైపు వెళ్ళాల్సిరావడం, అదీగాక ప్రాజెక్టు వద్దకు భారీ వాహనాలు వెళ్ళే సమయంలో మలుపువద్ద నిలిచిపోతుండడం తదితర కారణాలతో తరచూ ట్రాఫిక్ స్థంభిస్తుంటుంది. ఎక్కువగా సోమశిల రోడ్డు సెంటర్ వద్దనే ట్రాఫిక్ స్థంభిస్తుంటుంది. గతంలో దుకాణాల యజమానులు సక్రమంగా సహకరించనందున రోడ్డును ఎక్కువగా విస్తరించలేకపోయారు. మద్యలో డివైడర్లు ఏర్పాటు చేయడం, ఇరువైపులా దుకాణాల ముందు ద్విచక్ర, ఇతర వాహనాలను



నిలుపుతుండడం, రోడ్డు అంచుల్లో తోపుడుబండ్ల వ్యాపారాలు తదితరాలతో ట్రాఫిక్ అవస్థలు తప్పడం లేదు. ఈవిషయమై మున్సిపల్, పోలీస్ అధికారులు దృష్టి సారించి పరిస్థితిని గమనించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అవినీతిని ఎత్తిచూపితే అక్రమ కేసులా

**-ఉదయగిరిలో టీడీపీ నేతలపై కేసులను ఖండించిన**

**-మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**-రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ రివర్స్ విధానాలు, కక్షసాధింపులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది**

**-ప్రశ్నించే హక్కును ప్రభుత్వమే హరించేస్తోంది. అక్రమాలను ఎత్తిచూపి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారు**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ఉదయగిరిలో పేదలకు ఇళ్లకు ఉపయోగించాల్సిన సబ్సిడీ సిమెంట్ ను హౌసింగ్ అధికారి హర్షవర్ధన్ రెడ్డి సొంత భవన నిర్మాణానికి ఉపయోగిస్తూ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు తదితరులకు అడ్డంగా దొరికిపోయారు.కాలనీ ఇళ్లకు ఉపయోగించాల్సిన కంకర, రాళ్లను కూడా ఆ అధికారి సొంత అవసరాలకు తోలుకున్నట్లు గుర్తించారు.అడ్డంగా దొరికిపోయిన అధికారి మరింత బరితెగించి వైసీపీ నేతలతో కలిసి టీడీపీ నాయకులపై దాడులకు పాల్పడటం దురదృష్టకర పరిణామం.దాడి చేసిన వారిపై కేసులు లేవు కానీ అక్రమాలను బయటపెట్టి, దాడులకు గురైన బాధితులు మాత్రం నిందితులుగా మారిపోయారు.అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిపోయి సంబంధం లేని వారితో అట్రాసిటీ చట్టం ప్రకారం కేసులు పెట్టించడం దుర్మార్గం.సబ్సిడీ సిమెంట్ ను వాడుకుంటూ దొరికిన అధికారి రెడ్డి, పట్టుకున్న టీడీపీ నాయకుడు రెడ్డి. మా నాయకులపై బనాయించింది మాత్రం అట్రాసిటీ కేసు.దొంగతనం చేస్తూ దొరికిపోయిన దొంగలేమో దొరలవుతున్నారు. అవినీతిని ఆధారాలతో సహా బయటపెట్టిన వారు మాత్రం అక్రమ కేసులు నిందితులుగా మారుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలి. పేదల సిమెంటు, కంకర, రాళ్లు అక్రమంగా వినియోగించుకుంటున్న హౌసింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలి.లబ్ధిదారులకు చెందాల్సిన సిమెంట్ బస్తాలు, ఇటుకలు వారికే అందేలా చర్యలు చేపట్టాలి. టీడీపీ నాయకుడు మన్నేటి వెంకటరెడ్డి తదితరులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

## శ్రీవారి సేవలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి.



**నెల్లూరు మేజర్ న్యూస్:** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం ఉదయం బ్రేక్ సమయంలో మిత్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శ్రీవారి కరుణ, కటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# నెల్లూరు జిల్లా, రూరల్ ప్రజలకు 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు - ఎంపీ ఆదాల

**మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎంపీ ఆదాల ఆకాంక్ష**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా, రూరల్ ప్రజలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, పచ్చని పాడిపంటలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా ప్రజలందరి తరపున ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో మరోసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి ప్రజలకు రెట్టింపు సంక్షేమ పథకాలను అందించే శక్తిని, ఆరోగ్యాన్ని ఆయనకు ఇవ్వాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు.అదేవిధంగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి నెల్లూరు జిల్లా, రూరల్ ప్రజలకు, విజయ డైరీ రైతులకు, పాలకులకు,



అధికారులకు, సిబ్బందికి, వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు - వి.పి.ఆర్ దంపతులు

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ఈ నూతన సంవత్సరం 2024.. జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందించాలని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిగారు, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ శ్రీమతి ప్రశాంతి రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. న్యూ ఇయర్ సందర్భంగా జిల్లా ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. గత తప్పులను సరిదిద్దుకోవడానికి, నూతన లక్ష్యాన్ని సాధించడానికి కొత్త సంవత్సరంతో మరో అవకాశం వచ్చిందన్నారు. కొత్త ఏడాదిలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. అవధుల్లేని సంతోషంతో 2024.. ప్రజల జీవితాల్లో గుర్తుండిపోవాలన్నారు. గతేడాదిలో జరిగిన మంచి కన్నా మరింత మేలు కలగాలని శ్రీ వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. పాత



చేదును మరచి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి విజయం వైపు అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు.

# ఇన్‌చార్జ్‌గా మురళీయే ముద్దు...కిరణ్ వద్దు

**- అధికారులు వద్దు!**

**- లోకల్ కావాలి**

**- వైసిపి నాయకుల స్పష్టం**

**గూడూరు, మేజర్‌న్యూస్** నియోజకవర్గంలో వైసిపి నాయకులు పార్టీ అభ్యర్థిత్వంపై వస్తున్న పుకార్లకు అధిష్టానం తగిన విధంగా న్యాయం చేయాలని ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం గూడూరులో నియోజకవర్గ స్థాయిలో కన్వీనర్లు, నాయకుల నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీకి కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడినే అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే ఎంఎల్ఏగా నాన్ లోకల్‌కు అదీ అధికారికి ఇచ్చితాము పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. ప్రభుత్వ అధికారిని అభ్యర్థిగా నిర్ణయిస్తే తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గం లోని వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను సంప్రదించకుండా గూడూరు ఎమ్మెల్యే టికెట్ ప్రభుత్వఅధికారికి వస్తే సహకరించేది లేదని మెజారిటీ మండలాల కన్వీనర్ లు, ఎంపీటీసి లు, సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. పార్టీ కోసం పని చేసిన వ్యక్తి ప్రస్తుత ఎమ్మెల్సీ మేరిగమురళి కి గూడూరు టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని గూడూరు, చిల్లకూరు, కోట,చిట్టమూరు మండలాల కన్వీనర్‌లు పేర్కొనడం విశేషం. పార్టీ కోసం పనిచేసిన వ్యక్తులకు స్థానికంగా ఉండే వ్యక్తులు టికెట్ ఇస్తే బాగుంటుందని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాలు తెలుసుకొని టికెట్ ఇస్తే కలిసి పనిచేస్తామని గూడూరు టౌన్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారి నియోజకవర్గంలో సిలికా, గ్రావెల్, క్వార్జ్, ఇసుక వంటి ఖనిజాల అక్రమ మైనింగ్‌లో అక్రమంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని అటువంటి వ్యక్తి కి టికెట్ ఇస్తే సహకరించేది లేదు పేర్కొనడం విశేషం. నియోజకవర్గంలో మెజారిటీ ఓట్లు ఉన్న గూడూరు పురపాలక సంఘం ప్రత్యేకాధికారిగా ఉండి పట్టణంలో పరిపాలన పట్టించుకోని అధికారికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కోట్లాది రూపాయలు పురపాలక సంఘం నిధులు అక్రమంగా స్వాహా చేయడంలో ఆయన నిర్లక్ష్యం కారణమని పేర్కొన్నారు. నియోజక్వర్గంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు పెద్లకు కట్టబెట్టడంలో ఈ అధికారి పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారిగా ప్రజలకు న్యాయం చేయలేని



వ్యక్తి కి గూడూరు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే, నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి న్యాయం జరగదని ఆందోళన వ్యక్తం చేశారు. గూడూరు నియోజకవర్గం లో వైసీపీ పార్టీ కోసం ఎవరు పనిచేసారు, ఎవరికి టికెట్ ఇస్తే బాగుంటుందని నియోజకవర్గం లోని అన్ని మండలాల కన్వీనర్ లు, సర్పంచ్ లు, ఎంపీటీసి లు నాయకులు, కార్యకర్తలను సంప్రదించి అభిప్రాయం తెలుసుకొని, వైసీపీ అధిష్టానం గూడూరు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే అందరూ కష్టపడి పనిచేసి గూడూరు వైసీపీ అభ్యర్థి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం అని, లేని పక్షంలో గుణపాఠం తప్పదన్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు నిజమయ్యేలా గూడూరు ప్రభుత్వ అధికారికి వైసీపీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే నియోజకవర్గం లోని వైసీపీ మెజారిటీ నాయకులు కార్యకర్తలు, ఐదు మండలాల కన్వినర్ లు అస్త్ర సన్యాసం చేస్తాం కాని ఎన్నికలలో పనిచేయం అని పరోక్షంగా తెలిపారు. విజయసాయి రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు ఇష్టాను సారం అభ్యర్థులను ప్రకటించడానికి ఎవరంటూ వైసీపీ సీనియర్ నాయకులు బహిరంగంగా ఆవేదన వెలిబుచ్చారు. గూడూరు రూరల్, చిల్లకూరు కన్వీనర్లు విజయ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డు అందుబాటులో లేక పోవడంతో ఫోన్ ద్వార సమావేశంలో తమ అభిప్రాయం వెల్లడించారు. ఇంకా ఈ సమావేశంలో గూడూరు టౌన్ వైసీపీ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, కోట, చిట్టమూరు, మండలాల కన్వినర్ లు సంపత్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,టౌన్ కార్యదర్శి నారాయణ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,బాలకృష్ణరెడ్డి,బాబురెడ్డి, అట్ల శ్రీనివాసులురెడ్డి, తాళ్లూరు శ్రీనివాసులు, రాఘవ రెడ్డి, వంకా రవీంద్ర, నరమల వెంకటరమణయ్య, యువ నాయకులు నేదురుమల్లి హరీష్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు సాయి, సుభాన్ భాయ్,వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల్లో హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన రఘు..



## రఘునాథ్ రెడ్డికి ఘనంగా జన్మదిన వేడుకలు..

**సంగం.మేజర్ న్యూస్.** స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విధేయుడుగా, ఆయన అడుగులో అడుగు వేసిన మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి ప్రజల హృదయాలను గెలిచిన ఆ వ్యక్తికి ఆదివారం 50 వ పుట్టినరోజు వేడుకలు వైసిపి నాయకులు, ఆర్యవైశ్య నాయకులు అనుమాన శెట్టి రామారావు, దేవాలయ చైర్మన్ పెరుమాళ్ళ రవీంద్రబాబు,రమేష్ బాబు,ఊటుకూరుజనార్దన్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కే జహంగీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా

సంగం బస్టాండ్ సెంటర్లో వైసిపి మాజీ మండల కన్వీనర్, వైసిపి సీనియర్ నాయకులు కంటాబత్తిన రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు మధ్యఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా ఏర్పాటు చేసిన కేకును రఘునాథరెడ్డి తో కట్ చేయించి సంబరాలు నిర్వహించారు. సంగం గ్రామానికి ఆయన ఎన్నో అభివృద్ధి పనులు చేశారని కొనియాడారు .ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మండలంలో ఎదురులేని నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగారని, మరెన్నో పదవులు అలంకరించాలని, నిండు నూరేళు జీవించాలని తెలిపారు. రఘునాథ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సహకారంతో అండదండలతో మండలంలోని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు.కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి సిమెంట్ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేమన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సర్పంచుల సంఘం నాయకులు మాణికుల చందన్ కుమార్, వైసిపి నాయకులు ఫణి కుమార్ రెడ్డి,,పట్టాభిరామిరెడ్డి, కొరిమెర్ల మల్లికార్జున రావు,,సోషల్ మీడియా కన్వీనర్, చిరివెళ్ల వేణు, ఎర్రంశెట్టి శివకుమార్, ఎందాసి మహేష్ బాబు, మాజీ జెడ్పిటిసి దేవ సహాయం,తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

**- జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి**

**- పలువురికి నియామక పత్రాలు**

**అందజేసిన సుజయ్ బాబు.**



**నెల్లూరు మేజర్ న్యూస్:** జనసేన పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకు కచ్చితంగా గుర్తింపు ఉంటుందని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబుతో కలిసి పలువురికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగర జనసేన ఆధ్వర్యంలో పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న 15 మంది నగర కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, 20వ డివిజన్ ఇన్చార్జి ను నియమించడం జరిగిందన్నారు. జనసేన పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. నూతనంగా నియమించబడిన వారు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన , టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. డివిజన్ ఇన్చార్జులు, జనసైనికులు గడపగడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. 20 వ డివిజన్ ఇన్చార్జిగా భార్గవ్ , నగర కార్యదర్శులుగా ప్రతాప్ , సునీత ,మహేష్ సింగ్ , వినయ్ , కార్తీక్ .. సంయుక్త కార్యదర్శులుగా మణికంఠ , సదాశివం, అమీర్ జాన్ , వంశీ తదితరులను నియమించడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి షేక్ అలియా నగర ప్రధాన కార్యదర్శులు కాంతర్ , కరీం నగర ఇంచార్జులు పవన్, అనుదీప్ , శ్రీనివాస్ ముదిరాజ్ , శనివారపు అజయబాబు , శ్రీమంతుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర కానుకగా అమృత్ భారత్ రైలు.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** జనవరి .1 2024 నూతన సంవత్సర పుష్కరించుకొని .సోమవారం 12 గంటల 30 నిమిషాలకు. గూడూరు రైల్వేస్టేషన్లో అమృత్ భారత్ రైలుప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని. ప్రయాణికులు పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని స్టేషన్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు కోరారు.గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో స్టేషన్ సుపర్నిడెంట్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమృత్ భారత్ రైలు మాల్టా నుంచి బెంగళూరుకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు .ఈ రైలు జనవరి ఒకటో తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు గూడూరు రైల్వే స్టేషన్ కి వస్తుందని ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని. ప్రయాణికులు ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కుమార్ ప్రసాద్. శ్యామ్ జి.ఆర్ పి ఎస్ .ఐ కేకే నాయుడు, ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ లీలా కృష్ణ పాల్గొన్నారు.

## నేషనల్ స్కూల్ గేమ్స్ లో పతకం సాధించిన ఎన్ బి కె ఆర్ విద్యార్థి హిమతేజ



**కోట,మేజర్ న్యూస్** మహారాష్ట్రలో జరిగిన 67వ నేషనల్ స్కూల్ గేమ్స్ 100 మీటర్ల పరుగు పందెంలో ఎన్ బి కె ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ సి ఇ సి చదువుతున్న వలిపి హిమతేజ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరపున పోటీ లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించారు. త్వరలో జరిగే అంతర్జాతీయపోటీలకు అర్హత సాధించిన , సిల్వర్ మెడల్ సాధించిన హిమతేజను ఎన్ బి కె ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ రామక్రిష్ణ రెడ్డి, కోఆర్డినేటర్ టి రాజేష్ ,అధ్యాపకులు శ్రీ శారద ,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు హిమతేజకు అభినందనలు తెలియజేశారు.

## సచివాలయ ఉద్యోగుల సంఘ జాయింట్ సెక్రటరీగా బిలాల్



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ విలేజ్ సెక్రటేరియట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీగా ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ మొహమ్మద్ బిలాల్ ను ఆ సంఘ రాష్ట్ర నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆ మేరకు ఆయనకు ఉత్తర్వులు జారీ చేసినట్లు బిలాల్ తెలిపారు ఈ సందర్భంగా బిలాల్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన ఈ పదవికి వన్నె తెచ్చేటట్టు సచివాలయ ఉద్యోగుల సంక్షేమం సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు పదవి ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి సహకరించిన సహచర ఉద్యోగులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## నూతనక్యాలెండర్స్ ఆవిష్కరణపాస్టర్.నరసింహులు.



**సంగం(.మేజర్ న్యూస్.)**సంగం రక్షణ సువార్త మందిరములో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్స్ఆవిష్కరణ పాస్టర్ నరసింహులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా పాస్టర్ నరసింహులు మాట్లాడుతూ ప్రతిరోజు దినవాగ్దానములతో రూపొందించామని అన్నారు. విశ్వాసులకు వాక్యాలు ప్రాముఖ్యత నిస్తాయని పేర్కొన్నారు. ఉదయం రాత్రి వేళల్లో వాక్యాన్ని ధ్యానించేందుకు నూతన క్యాలెండర్స్ ఉపయోగపడుతాయని వివరించారు. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు మార్గంలో నడవాలని ఆయన సూచించారు. ఎందుకంటే ఏసుక్రీస్తుని స్వీకరిస్తే మంచి నడవడికి,ఆరోగ్యం, నీతి, నిజాయితీ, ఉంటుందని ఆయన్ని సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో సంఘపెద్దలు రాగవయ్య సుదాకర్ వెంకటమ్మ ధనమ్మ దావీదు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న యువకుడు.



**కోవూరు మేజర్ న్యూస్.**మండలంలోని పడుగు పాడు పంచాయతీ పరిధిలోని చంద్రమౌళి నగర్ కు చెందిన రమణమ్మ మృతి చెందగా మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్న ఘటన ఆదివారం చోటుచేసుకుంది చంద్రమౌళి నగర్ కు చెందిన రవణమ్మ మృతి చెందగా అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరూ లేకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న జిల్లా వైఎస్ఆర్పి ఎస్టీ సెల్ సెక్రెటరీ ఏకశిర లోక్ సాయి రవణమ్మ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. దీంతో లోక్ సాయిని పలు అభినందించారు

# చెన్నై మారథాన్లో నాయుడుపేట విద్యార్థుల ప్రతిభ.



నాయుడుపేట (మేజర్ న్యూస్):తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు ఉదయనిధి జన్మదిన సందర్భంగా ఆదివారం నిర్వహించిన బిగ్గెస్ట్ మారథాన్ పరుగు పందెంలో నాయుడుపేటకు చెందిన నాయుడుపేట స్పోర్ట్స్ ఫౌండేషన్ పరుగు వీరులు విజేతలుగా నిలిచారు. 10 సంవత్సరముల లోపు విభాగంలో బాలికలకు నిర్వహించిన మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో రజిత పథకం సాధించిన మామిడి మయూరి మెడల్ తో పాటు నగదు బహుమతిని అందుకున్నారు. 10 సంవత్సరముల లోపు బాలుర విభాగంలో మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో నాలుగవ స్థానం ఐదు కిలోమీటర్ల పొరుగుపందెంలో నాలుగో స్థానాన్ని సాధించి మామిడి మహేందర్ ప్రేక్షకుల ప్రశంసలను అందుకున్నారు. విజేతలకు తమిళనాడు పరిశ్రమల శాఖామంత్రి తీరుతంగం తెన్నేరసు చేతుల మీదుగా బహుమతి ప్రధానం నిర్వహించారు. నాయుడుపేట స్పోర్ట్స్ ఫౌండేషన్ ద్వారా క్రీడాకారులకు తర్ఫీదును ఇస్తూ జిల్లా స్థాయిలోనే గాక అంతర్ రాష్ట్ర స్థాయిలో కూడా పతకాలు సాధించేలా తీర్చిదిద్దుతున్న అంతర్జాతీయ క్రీడాకారుడు మామిడి లక్ష్మయ్యను పలువురు అభినందించారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం.



గూడూరు రూరల్ .మేజర్ న్యూస్ .స్వచ్ఛంద సేవా సంస్థలు పేదవారికి చేస్తున్న సహాయాన్ని వారు సద్వినియోగం చేసుకొని . సహాయం చేసే వారిని గుర్తుంచుకోవాలని .సమాజంలో ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు.గూడూరు పట్టణ సమీపంలోని చవటపాలెంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి , ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి అందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర మహిళా మండలి , ఇన్నర్ వీల్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు .సమాజంలో సత్ప్రవర్తనతో ఉంటూ మంచి పేరు పొందాలని తెలిపారు. ఇటీవల కాలంలో ఎక్కువమంది మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని సంఘవిద్రహశక్తులుగా మారుతున్నారని అటువంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. క్లబ్ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేటి పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణ చూసుకోవాలని మంచి ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. చిన్నతనం నుండి జంక్ ఫుడ్ లు తినే చిన్న వయసులోనే ఆరోగ్య సమస్యలతో ఎక్కువ మంది హాస్పిటల్ కి వస్తున్నారని తల్లిదండ్రులు మంచి ఆహారాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణు వందన, స్నేహలత రెడ్డి శశిరేఖ,రత్నం తదితరులు పాల్గొన్నారు.

# నృత్యాలతో అంగన్వాడీలు నిరసన.



గూడూరు రూరల్. మేజర్ న్యూస్. అంగన్ వాడీలు తమ సమస్యలు పరిష్కారం కోసం తలపెట్టిన సమ్మె 20 వ రోజుకు చేరుకుంది.అనంతరం నృత్యాలు తో వినూత్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ . అంగన్వాడీలు గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోవడంలేదన్నారు. ప్రతి పక్షంలో ఉన్నపుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ లకు ఇచ్చిన హామీ లను వెంటనే నేరవేర్చాలన్నారు.అంగన్వాడీ ల న్యాయ పరమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించకుంటే నిరసన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ అధ్యక్షురాలు ఇంద్రావతి, కార్యదర్శి ప్రభావతి, సెక్టార్ లీడర్స్ ముని కుమారి, మంగమ్మ, లక్ష్మి, ప్రసన్న , భారతి, పెంచలమ్మ ,రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్,సీఐటియు పట్టణ,నాయకులు బి.వి రమణయ్య, సురేష్, ఆడపాల ప్రసాద్ , గుర్రం రమణయ్య,వి.అర్. ఏ సంఘం అధ్యక్షులు వెంకట సుబ్బయ్య,బి. చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి కార్మికులు కూడా మోగించిన సమ్మె సైరన్ -కమీషనర్కు నోటీసు

ఆత్మకూరు,మేజర్న్యూస్: ఆత్మకూరులో ఏఐటియుసి అనుబంధ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్యూనియన్ కూడా సమ్మెకు సమాయత్తమైంది. ఇప్పటికే ఆరురోజులుగా సిఐటియు అనుబంధ కార్మికసంఘం నిరవధిక సమ్మె చేస్తున్న విషయం విధితమే. కాగా ఏఐటియుసి అనుబంధ సంఘం కూడా తమ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల4వతేదీనుండి నిరవధిక సమ్మెకు దిగనున్నామిన ఆ యూనియన్ నాయకులు ఆదివారం ప్రదర్శన నిర్వహించి మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావుకు సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, కనీసవేతనాలు చెల్లించడం లేదని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయడం లేదని , పలురకాలుగా ఆందోళనలు చేసినా ఫలించనందున, ప్రభుత్వం స్పందించనందున నిరవధిక సమ్మెకు నిర్ణయించామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి అనుబంధ కార్మికసంఘ నాయకులు జె.నాగరాజు, మునీర్బాబు,



బి.హజరత్తయ్య, ఎం.చెంచయ్య, పి.కృష్ణయ్య, పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



వింజమూరు మేజర్ న్యూస్ ఉదయగిరి నియోజకవర్గం ప్రజలకు అధికారులకు బిజెపి నాయకులకు కార్యకర్తలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలును ఎం ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం రమేష్ రెడ్డి తెలిపారు నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో భారీ పంటలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు ఈ నూతన సంవత్సరంలో ప్రజలు ఎలాంటి బాధలు లేకుండా సుఖవంతంగా సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు

## శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ

చిల్లకూరు మేజర్ న్యూస్: చిల్లకూరు మండలం,తూర్పుకనుపూరు గ్రామంలో వెలసియున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను దేవస్థానం చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.కొత్త సంవత్సరం అంతా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంకా ఈకార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, సిబ్బంది ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అరవపాలెం విద్యార్థిని అభినందించిన శ్రీసిటీ ఎండి రవి సన్నారెడ్డి.



చిట్టమూరు మేజర్ న్యూస్ ఇంటర్మీడియట్ బోర్డు మరియు కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో చిట్టమూరు మండలం అరవపాలెం శ్రీ సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి జూనియర్ కళాశాలకు చెందిన జి వెంకటరమణమ్మ బహుమతిని అందుకోవడంపై శ్రీసిటీ ఎండి రవి సన్నారెడ్డి అభినందించారు. అరవపాలెంలో సీనియర్ ఇంటర్ బైపీసీ చదువుతున్న వెంకటరమణమ్మ వ్యాసరచన పోటీల్లో గూడూరు డివిజన్ స్థాయిలో తృతీయ బహుమతిని శనివారం ఎస్వీయూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందుకున్న విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు. అరవపాలెంలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ఉన్నత ప్రమాణాలతో,మంచి ఉత్తీర్ణత సాధించి,అన్ని రంగాల్లో రాణించాలన్నారు.శ్రీ సిటీ ప్రతినిధులు సురేంద్రబాబు,ఉద్దూరు రాజగోపాల్ లు విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజలకు, ఉన్నతాధికారులకు, సహోద్యోగులకు
ఇంజనీరింగ్ విభాగ సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు...
నూతన సంవత్సర మరియు సంక్రాంతి
2024 శుభాకాంక్షలు
Happy Makar Sankranti
ఇంజనీరింగ్ విభాగం - నగరపాలక సంస్థ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
టి.సంపత్ కుమార్
సూపరింటెండింగ్ ఇంజనీర్
ఎన్.చంద్రయ్య
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
టి.శ్రీనివాస సంజయ్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
పి.ఎస్.ఎం.ప్రసాద్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
పి.వి.అనిల్ కుమార్
డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
సి.సురేష్
డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
జి.ఎస్.ఆర్.ప్రసాద్
డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
షేక్ ముజాహిద్దీన్
డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
సి.వి.ఎన్.కుమార్
డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
డి.చాణిక్య
అసిస్టెంట్ ఇంజనీర్
కుమారి అర్పిత
అసిస్టెంట్ ఇంజనీర్
షేక్ ఫజిల్
అసిస్టెంట్ ఇంజనీర్
ఎం.సాయి క్రిష్ణ
అసిస్టెంట్ ఇంజనీర్
శ్రీమతి డి.మాధవి
అసిస్టెంట్ ఇంజనీర్
డి.వి.రమణారెడ్డి
అసిస్టెంట్ ఇంజనీర్
శ్రీమతి కె.సుదీష్ణ
అసిస్టెంట్ ఇంజనీర్
కె.అంకలింగం
అసిస్టెంట్ ఇంజనీర్




నూతన సంవత్సర శుభాకాంక్షలు
ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి
సూళ్ళూరుపేట నియోజకవర్గాన్ని అహర్నిశలు కృషితో అభివృద్ధి పథం పైపుపయనింపజేస్తున్న
మా ప్రియతమ నాయకులు, తిరుపతి తిరుమల దేవస్థానం పాలకమండలి సభ్యులు,
సూళ్ళూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు
గౌ॥శ్రీ కిలివేటి సంజీవయ్య గారికి
2024
నాయుడుపేట ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు,
వైసీపి నాయకులకు, కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
నూతన సంవత్సర,
సంక్రాంతి
శుభాకాంక్షలు
శ్రీమతి కటకం దీపిక
చైర్ పర్సన్, నాయుడుపేట మునిసిపాలిటి.
వి.శ్రీనివాసులు
కమిషనర్, నాయుడుపేట మునిసిపాలిటి.